ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
మంగళవారం 23, మే 2023 8 పేజీలు

## చదువుతోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆదిలాబాద్, ప్రభాతవార్త: చదువుతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి సమాజంలో అసమానతలను తొలగించిన మహనీయుడు ఎం.వి భాగ్యరెడ్డివర్మ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిఎస్ అన్నారు.

2 లో..

## వివోఏల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి



- వివోఏల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముట్టడి
- వివోఏలపై అధికారుల బెదిరింపులు ఆపాలి
- సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం
- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం
- దుంపల రంజిత్ కుమార్ ఐకేపి వీవోఏ (సిఐటియూ) జిల్లా గౌరవ అధ్యక్షులు



2 లో..

మంచిర్యాల, ప్రభాతవార్త

ఐకేపి వివోఏల ఉద్యోగుల సంఘం(సీఐటియూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని తాపీ మేస్త్రీ సంఘం భవనం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ వెళ్లి కలెక్టరేట్ ముట్టడి చేసి అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఐకేపి వివోఏ(సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపి వీవోఏలు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 2 నెలల క్రితం నుండి సెర్ప్ సిఈఓ, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చిన స్పందించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుంది.

## పశువైద్యం దైవాధీనం



- వేధిస్తున్న సిబ్బంది కొరత
- మూగజీవాలకు అందని వైద్య సేవలు
- ఇబ్బందుల్లో పశుపోషకులు

ఖానాపూర్, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలోని పశువైద్యశాలలో వైద్య సిబ్బంది కొరత వలన మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదని గ్రామస్థులు పశువైద్యశాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పశుపోషకులు మాట్లాడుతూ లింగాపూర్ గ్రామం నుంచి కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పశువైద్య సేవల కోసం పశువైద్యశాలకు వస్తుంటారు. ఇంచార్జి డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్ సత్తనపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తూ లింగాపూర్ గ్రామానికి ఎప్పుడు వస్తున్నాడో, ఎప్పుడు వెళ్తున్నాడో కూడా తెలీదు అంటున్నారు. గ్రామంలో పశువులకు ఆడపాదడపా వైద్య సేవలు అందించడం తప్పా పూర్తిగా పశువులకు వైద్య సేవలు చేసిన దాఖలాలు లేవని గ్రామస్థులు అంటున్నారు.

2 లో..

2 లో..



## పేద ప్రజల అభివృద్ధి కోసం.. ప్రభుత్వం కృషి

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ది చెందడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మామడ మండలంలోని కప్పన్‌పెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చేస్తుందన్నారు.

2లో...

## సెల్‌ఫోన్ పోతే సీఈఐఆర్‌తో పొందవచ్చు

జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త : ఎవరిదైన తమ సెల్‌ఫోన్ పోతే, చోరీ బాధితులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి(సిఈఐఆర్) రిజిస్టర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదుచేస్తూ పోయిన సెల్‌ఫోన్ తిరిగిపొందే అవకాశం ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.



## నకిలీ విత్తనాల సరఫరా, విక్రయంపై ప్రత్యేక నిఘా...

2 లో..

- -నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే పీడి యాక్ట్ తప్పదు
- -నకిలీ విత్తనాలు అమ్మిన, అక్రమ రవాణా చేసిన నిందితులకు కౌన్సిలింగ్
- --డీసీపీ రాంనాథ్ కేకన్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గతంలో నకిలీ విత్తనాల విక్రయం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడినటువంటి 96 మంది నిందితులకు సోమవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, అగ్రీకల్చర్ అధికారులతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# వివోఏల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి

మంచిర్యాల, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఐకేపి వివోఏల ఉద్యోగుల సంఘం(సీఐటియూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని తాపీ మేస్త్రీ సంఘం భవనం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ వెళ్లి కలెక్టరేట్ ముట్టడి చేసి అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐకేపి వివోఏ(సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపి వీవోఏలు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 2 నెలల క్రితం నుండి సెర్చ్ సిఈఓ, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చిన స్పందించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుంది. జిల్లా మండలం అధికారులు సమ్మె చేస్తున్న వీవోఏలను విధుల నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురి చేయడం ఆపాలి. ఎందుకంటే సమస్యలపై పోరాడే హక్కును భారత రాజ్యాంగం కల్పించింది. రాజ్యంగ హక్కులను కాలరాస్తే ఊరుకోం. వీవోఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలి. అందరికి వేతనాలు పెంచిన ప్రభుత్వం వీవోఏలకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. కుంటాల కుమార్ ఐకేపి (సిఐటియు) జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మేము గత 36 రోజుల నుండి మండల కేంద్రాల్లో సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణం మా భాదలు ప్రభుత్వం దృష్టికి పోవాలని ఎండ అనక వాన అనక మేము పోరాటం చేస్తున్నాం. మామ్మల్ని సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి. ఉద్యోగ భద్రత,



10లక్షలు ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలి. ఇప్పటికైనా రాష్ట్ర సెర్ఫ్ సిఈఓ రాష్ట్ర మంత్రులు మమ్మల్ని చర్చలకు పిలవాలి. సమస్యలు పరిష్కారం చేయాలి. లింగంపల్లి వెంకటేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు అభివృద్ధి కొరకు నిరంతం కష్టపడుతున్న వివోఏల కనీస వేతనం అడగటం తప్పా.. మా బతుకులు మార్చేది ఎవరు. మేము మనషులమే కదా. మాకు కనీస వేతనం ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం...ఆన్‌లైన్ పనులు రద్దు చేయాలి. గ్రేడింగ్ విధానంతో మమ్మల్ని మానసికంగా ఇబ్బందులు గురిచేయడం వలన చాలా మంది వివోఏలు అనారోగ్య బారిన పడుతున్నారు. రమాదేవి రిజత అనిత జిల్లా కమిటి సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధికి తొడ్పడి వారికి బ్యాంకు లింకేజి నుండి లోన్స్ ఇప్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరం రోడ్డు మీదకు వచ్చి సమ్మె చేస్తుంటే ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదు. ఈ ప్రభుత్వానికి మహిళలంటే గౌరవం ఉంటే వెంటనే మా సమస్యలు పరిష్కరించాలి. గత కొన్ని సంవత్సరాలుగా సబ్బ్యులకు రావాల్సిన అభయహస్తం డబ్బులు వెంటనే చెల్లించాలి. గ్రామ సంఘాలకు పక్క భవనాలు నిర్మించాలి. సెర్ఫ్ నుండి ఐడి కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలి. మా సమస్యల పై రాష్ట్ర మంత్రులు చర్చలకు పిలిచి పరిష్కరం చేయాలి. లేకుంటే రాబోయే రోజుల్లో హైదరాబాద్ సెర్ఫ్ ఆఫీస్ ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పుట్ట పోషం జిల్లా కోశాధికారి, అన్వార్, అలిమ్, సురేష్, వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు తుకారం, దాసు, జిల్లా సలహాదారులు అన్ని మండలాల వీవోఏలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల సరఫరా, విక్రయంపై ప్రత్యేక నిఘా

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గతంలో నకిలీ విత్తనాల విక్రయం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడినటువంటి 96 మంది నిందితులకు సోమవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, అగ్రికల్చర్ అధికారులతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను మోసగిస్తే పీడి యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ పరిదిలో నకిలీ విత్తనాల విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, సరఫరా చేసినా పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. వానాకాలం సాగును దృష్టిలో ఉంచుకొని రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో నకిలీ విత్తనాల సరఫరా, ఉత్పత్తి అమ్మకాలను అరికట్టడానికి వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్తంగా మండల స్థాయిలో



ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీస్ టీమ్స్ ఎప్పటి కప్పుడు తనిఖీలు, అవగాహన సద స్సులు నిర్వహించనున్నట్లు వెల్ల డించారు. జిల్లాలో ఎవరైన వ్యాపా రులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే స్థానిక, పోలీస్ అధికారులకు గాని, డయల్ 100కు గాని సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జగదీష్, మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ అశోక్ కుమార్, అగ్రికల్చర్ అధికారులు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## పశువైద్యం

# దైవాధీనం

ఖానాపూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :**నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలోని పశువైద్యశాలలో వైద్య సిబ్బంది కొరత వలన మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదని గ్రామస్థులు పశువైద్యశాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పశుపోషకులు మాట్లాడుతూ లింగాపూర్ గ్రామం నుంచి కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా పశువైద్య సేవల కోసం పశువైద్యశాలకు వస్తుంటారు. ఇక్కడ ఇంచార్జి డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్ సత్తనపల్లి



గ్రామంలో విధులు నిర్వహిస్తూ లింగాపూర్ గ్రామానికి ఎప్పుడు వస్తున్నాడో, ఎప్పుడు వెళ్తున్నాడో కూడా తెలీదు అంటున్నారు. గ్రామస్థులు గ్రామంలో పశువులకు ఆడపాదడపా వైద్య సేవలు అందించడం తప్పా పూర్తిగా పశువులకు వైద్య సేవలు చేసిన దాఖలాలు లేవని గ్రామస్థులు అంటున్నారు. ఈ విషయంపై గ్రామస్థులు ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన ప్రయోజనం లేదని అన్నారు. మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన లింగాపూర్ , చుట్టుపక్కల గ్రామాలలోని గొర్రెలు,మేకలు, గేదెలు, ఆవులు, తదితర వాటికి ఏదైన అనారోగ్య సమస్య వస్తే పశువుల డాక్టర్ లేక గ్రామస్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే లిగాపూర్ గ్రామానికి పూర్తి బాధ్యతలు నిర్వహింప విధంగా ఒక డాక్టర్‌ని నియమించాలని గ్రామస్థులు కోరుతున్నారు. జీవాలక జబ్బుచేస్తే నయం చేసేందుకు డాక్టర్ లేకపోగా సమయానికి మందులు కూడా దొరకడం లేదంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కుమ్మరి రంజిత్, కమనమల స్వామి, కుర్ర భరత్, పడాల లింగన్న, సుతారి రాకేష్, లక్కవత్తుల రాజు, సురేష్, రవీంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు రైతులకు అమ్మితే చట్టరీత్యా చర్యలు, పిడి యాక్ట్ నమోదు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధి కారిని కరుణ,ఎస్సై ధత్తాద్రి సోమవారం తని ఖీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని కరుణ,ఎస్సై దత్తాద్రి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు,కల్తీ మందులు,డేట్ అయిపోయిన విత్తనాలు,మందులు రైతులకు అమ్మి రైతులను మోసం చేస్తే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా పిడి యాక్టు నమోదు చేస్తామని ఫర్టిలైజర్ యజమానులను హెచ్చ రించారు. మండలంలో ఎవరైనా నకిలీ విత్తనాలు గాని కల్తీ మందులు గాని అమ్మినచో సమాచారం ఇవ్వాలని అలా సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని వారు అన్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :**చదువుతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించి సమాజంలో అసమానతలను తొలగించినన మహనీయుడు ఎం.వి భాగ్యరెడ్డివర్మ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంవీ భాగ్యరెడ్డివర్మ 135 జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంవీ భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనన సమాజం పట్ల చేసిన సేవలు మరువలేనివని, ఎన్నో విద్యాసంస్థలు స్థాపించి అందరూ చదువుకునేలా ప్రోత్సహించారని, సమాజంలో అందరూ సమానమని చాటి చెప్పిన మహనీయుడన్నారు. విద్యను ఆయుధంగా మలిచి సమాజ అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తిఅని, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. నటరాజ్, ఆర్డీవో రమేశ్ రాథోడన, ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారిని సునీత కుమారి పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ పోతే సీఈఐఆర్‌తో

# తిరిగి పొందవచ్చు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :




**మొదటి పేజి తరువాయి :**ఎవరిదైన తమ సెల్‌ఫోన్ పోతే, చోరీ బాధితులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి(సిఈఐఆర్) రిజిస్టర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదుచేస్తూ పోయిన సెల్‌ఫోన్ తిరిగిపొందే అవకాశం ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. నూతన జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమలో సోమవారం ఎస్పీ మాట్లాడుతూ నూతనంగా వినియోగంలోకి వచ్చిన సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా గుర్తించి స్వాధీనంచేసుకున్న 15 సెల్‌ఫోన్లను వాటి యజమానులకు ఎస్పీచేతుల మీదుగా సోమవారం అందజేశారు. 20 పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోగొట్టుకున్న 51 సెల్‌పోన్లను గుర్తించి వాటిలో 36 సెల్‌పోన్లను పోలీస్‌స్టేషన్‌లో యజమానులకు అందజేయడం జరిగిందని తెలి పారు. టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సిఈఐఆర్ వెబ్‌సైట్ ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, ఎవరైతే మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారో వారు మొదట అదే నంబర్‌తో నూతన సిమ్ తీసుకుని మీ సేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. తదుపరి డబ్లుడబ్లుడబ్లు.సిఈఐఆర్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ చేసి అందులో రిక్వేస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టాలెన్ మొబైల్ లింక్‌ని క్లిక్‌చేసి పోయిన సెల్‌ఫోణ్ ఐఎంఈ నంబర్ కంపెనీ పేరు మోడల్, కొనుగోలు చేసిన రశీదు, మీసేవ దరఖాస్తు రశీదు నంబర్‌ను అప్‌లోడ్‌చేసి మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీస్‌స్టేషన్ వివరాలు చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా గుర్తింపుకార్డు, ఈమేయిల్ ఐడిని నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తద్వారా పోయిన మొబైల్ బ్లాక్ అవుతుంది. ఇదంతా పూర్తి అయిన తర్వాత తమ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు తిరిగి అందజేయడంలో కృషి చేసిన ఐటికోర్ విభాగం సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఐటి కోర్ ఇంచార్జి రవికుమార్, ఐటికోర్ విభాగం సిబ్బంది, పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రతీ గ్రామంలో కుల సంఘాల భవనాలను నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామంలో రూపాయలు 10 లక్షల నిధులతో నిర్మించిన జనలర్ కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మద్య విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మెన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, నాయకులు గౌతంరెడ్డి, భూషణ్‌రెడ్డి, దేవెంధర్‌రెడ్డి, ఏనుగు లింగారెడ్డి, గంగారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, సుంచు బాబు, వికాస్ రెడ్డి, సాయిరాం రెడ్డి, లింగన్న, ఫణీంధర్‌రావు, సురేంధర్‌రెడ్డి, సుభాష్‌రావు, లింగారెడ్డి, రఘు, ముత్యంరెడ్డి, శశికాంత్ రెడ్డి, అలీమ్, అశోక్, పాషా, రామ్‌దాస్, చిన్నయ్య, సాగర్, కృష్ణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దళితులకు విద్యా అవకాశం కల్పించేందుకు కృషిచేసిన మహనీయుడు మాదరి భాగ్యరెడ్డి వర్మ

**- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**





*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :*

దళిత జాతికి విద్య అవకాశాలు కల్పించేందుకు విశిష్ట కృషిచేసిన మహనీయుడు మాదరి భాగ్యరెడ్డి శర్మ అని జిల్లా కలెక్టర్ బొరకడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం మాదరి భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన ఆవరణలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆత్రం సక్కులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళజత జాతికి విద్య అకాశాలు కల్పించేందుకు పాఠశాలలు తెలిచి వారిలో మారనఉపనకు కృషిచేసిన మహనీయుడు భాగ్య రెడ్డి వర్మ అని అన్నారు. అలాటి కాలంలో బోగిని, దేవదాసి వ్యవస్థ నిర్మూలించేందుకు అహర్నిశలు కృషిచేశారని, మహిళల సంక్షేమం దిశగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను సాధించి దళితుల అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు నాగేశ్వర్‌రావు, సంతోష్, ఎస్‌సి కార్పొరేషన్ అధికారి సజీవన్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గాధవేని మల్లేష్, షెడ్యూల్డ్ కులముల మానిటరింగ్ సభ్యులు కేశవరావు, గోపాల్, అశోకన, గణేష్, గంగుబాయి, షెడ్యూల్డ్ కులాల సంఘాల ప్రతినిధులు, సంబంధితశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం

**- ఎమ్మెల్యే రేఖా నాయక్**

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు



అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులను అందజేస్తుందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదుపరి రాజూరా గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు ఫాక్స్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతుల వద్ద నుంచి వెంట వెంటనే ధాన్యం తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు ముద్రలోన్స్, పాడి పెంపకంపై అవగాహన

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*



గ్రామాలలో విజయ పాడి రైతులకు ముద్ర లోన్స్ కింద దరఖాస్తు చేసుకున్న వారికి అబ్దుల్లాపూర్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ తిరుమలేష్ ఆయా గ్రామాలను సందర్శించి లబ్ధిదారులకు గుర్తించి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ డైరీ నిర్మల్ మేనేజర్ దస్రు నాయక్ మాట్లాడుతూ పాడి రైతులకు ముద్ర లోన్స్, పాడి పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ముద్ర లోన్స్

మండలంలోని నగర్, బామ్ని, గడ్‌చాంద లోకేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలకు

భైంసా బీఎంసిలు కింద ఉన్న అన్ని గ్రామాలకు త్వరలో లబ్ధిదారులను గుర్తించి నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమలో సర్పంచ్ నరేంధర్ రెడ్డి, భైంసా ఇంచార్జి మేనేజర్ గజ్జారాం, ఫీల్డ్ సూపర్‌వైజర్ దండె రమేష్, నగర్ పాలమిత్ర సురేఖ, గడ్‌చాంద పాలమిత్ర నరేష్, బామిని పాలమిత్ర ప్రశాంత్, పాడి రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా పూర్ణ యువసేన సభ్యులు

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలంలో నిరుపేద కుటుంబానికి చెందిన చింత చంద్రహాస్ అనారోగ్యంతో మంచానికే పరిమితమై పూటగడవని పరిస్థితిలో ఉన్నా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకులు నియోజకవర్గ స్థానిక గిరిజన ముద్దుబిడ్డ బాదావత్ పూర్ణ చందర్ నాయఖ్ యువసేన సభ్యులు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణ యువసే సభ్యులు మాట్లాడుతూ కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ పూర్ణ యువసేన సభ్యులు డాక్టర్ మంతెన సత్యం, రాష్ట్ర బీసీ సంఘం యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొదాని వెంకటరమణ యాదవ్, ఆజ్మీర రాజేష్ నాయక్, ఉల్వకాని శ్రీనివాస్ యాదవ్, చెన్నూ మల్లేష్ యాదవ్, సిద్దు యాదవ్, బండి నవీన్, కడెం మండల స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించి ఉత్సాహపర్చిన మంత్రి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*




నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలను సోమవారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కబడ్డీ పోటీలో పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు. చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభకనబరిచి రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్, అడిషినల్ కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త



# ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీంధర్‌కు ముదిరాజ్ నేతల సన్మానం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లోని మత్స్యభవన్‌లో సోమవారం జరిగిన ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీంధర్ ముదిరాజ్ పదవీ విరమణ ప్రమాణ స్వీకారోత్సవానికి నిజామాబాద్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నేతలు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఇందులో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి ముదిరజ్, జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సతీష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అబ్బులు ముదిరాజ్, సలహాదారులు ఆర్మూర్ మల్లేష్, ముదిరాజ్, నిర్మల్ జిల్లా జర్నలిస్టు సట్ల హన్మాండ్లు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్మల్ జిల్లా బీజేపీ నేతలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను హైదరాబాద్‌లోని చంపాపేట్‌లో గల సామ సరస్వతి కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగాయి. నిర్మల్ జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశాల్లో నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి, జల్లా సహా ఇంచార్జి మ్యాన మహేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు రాథోడ్ రమేష్, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, పెంబి జడ్పిటిసి జానుభాయి, సీనియర్ నాయకులు రామారావు పటేల్, రవిపాండే, నారాయణరెడ్డిలు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : బీఎస్పీ

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు న్యాయవాది జగన్‌మోహన్ అన్నారు. నిర్మల్ రూరల్ మండలంలోని తల్వేద గ్రామంలో ఏర్పాటుచేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను తరుగు పేరుతో ఇబ్బంది పెట్టవద్దని కోరారు.

# దళితుడిని దూషించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

హాజీపూర్, ప్రభాతవార్త



సోషల్ మీడియా వేదికగా ఓ దళితుడిని అసభ్య పదజాలంతో దూషించిన కాంగ్రెస్ పార్టీ హాజీపూర్ మండల అధ్యక్షులు తోట రవి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హాజీపూర్ మండలానికి సంబంధించి ఓ వాట్సాప్ గ్రూపులో ఆదివారం సాయంత్రం ఆసాది ప్రవీణ్ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటోను గ్రూపులో పోస్ట చేయగా తోట రవి, ప్రవీణ్‌ను అసభ్య పదజాలంతో దూషించి చాడని సోమ వారం మండల కేంద్రంలో తెలంగాణ మాల మహానాడు జిల్లా కమిటీ, ఇతర దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా నికి పూల మాలలు వేసి అనంతరం అక్కడి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ వెళ్లి తోట రవిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేసి రిమాండ్ చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత వ్యక్తిని అసభ్య పదజాలంతో బాధాకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన హక్కులను రాజకీయ నాయకులు కాలరాస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసాది ప్రవీణ్‌ను అసభ్య పదజాలంతో అవమానించిన మానసికంగా లోనువుటకు కారణమైన తోట రవిపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకొనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోగాల కిష్టయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి మల్లన్న, తోకల రమేష్, బడికెల సమ్మన్న, ఎరుకల నర్సింగ్, ఆసాది ప్రవీణ్, దొంద ఆనంద్, జూపాక ధర్మయ్య, మండల రవికుమార్, ఈద తిరుపతి, దమ్మ సునీల్, చెన్నూర్ మండల అధ్యక్షులు సుద్దాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు తిరుపతి, రామ్‌టెంకి దుర్గయ్య, దమ్మ నారాయణ, మాలెం చెన్నయ్య, భోగి సురేందర్, బైన మోహన్, బడికెల మధు, బొడ్డు రాజశేఖర్, వంటి ప్రశాంత్, రెబ్బ పోచన్న, ఆసాది సతీష్, సాయి, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయ నిర్మాణానికి అదనపు నిధులు మంజూరుకు కృషి

**-జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త :





జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో నాలుగు వరసల రహదారి నిర్మాణంలో పోయిన పోచమ్మ దేవాలయం నూతనంగా నిర్మించేందుకు అదనపు నిధులు మంజూరుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్డీఓ రాజేశ్వర్‌తో కలిసి వాంకిడి జడ్పీటిసి తహసీల్దార్, వాంకిడి సర్పంచ్,దేవస్థాన కమిటీ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో పోయిన పోచమ్మ దేవాలయం నూతన నిర్మాణానికి గతంలో మంజూరు చేసిన నిధులు సరిపోనందున ప్రజా ప్రతినిధులు, దేవస్థాన కమిటీ చేసిన ప్రతిపాదన మేరకు అదనంగా నిధులు మంజూరుకు కృషిచేస్తానని తెలిపారు. నాలుగు వరుసర రహదారి నిర్మాణం పూర్తిచేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి అజయ్‌కుమార్, సర్పంచ్ బండి తుకారం, సింగిల్ విండో చైర్మన్ పెంటయ్య, దేవస్థాన కమిటి అధ్యక్షులు మహాజన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త





సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కోరారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో గల ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలను జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)బి. రాహుల్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు జిల్లాలో జరుగుతున్న జిల్లా స్థాయి పోటీలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. మండల స్థాయి పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో గల ఠాగూర్ స్టేడియంలో ఉదయం 9గం।। నుండి 11 గం।। వరకు, మధ్యాహ్నం 3గం।। నుండి రాత్రి 8గం।। వరకు వాలీబాల్, కబడ్డీ, బాక్సింగ్, రెస్లింగ్, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 23వ తేదీన మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో గల ఠాగూర్ స్టేడియంలో ఉదయం 7గం।। నుండి 11గం।। వరకు, మధ్యాహ్నం 3గం।। నుండి రాత్రి 8 గం।। వరకు అథ్లెటిక్స్, వెయిట్ లిఫ్టింగ్, ఖోఖో, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, ఆర్చరీ, హైటెక్ సిటీ క్లబ్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 24వ తేదీన ఉదయం 7గం।। నుండి 11గం।। వరకు, మధ్యాహ్నం 3గం।। నుండి రాత్రి 8గం।। వరకు మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో గల ఠాగూర్ స్టేడియంలో హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, మాకీ, జిమ్నాస్టిక్, షూటింగ్, బెల్లంపల్లిలోని టి.సి..ఓ.ఎ క్లబ్‌లో లాంగ్ టెన్నిస్‌లలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీల ముగింపు అనంతరం బహుమతులు ప్రధానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకొని క్రీడా స్పూర్తితో పోటీలలో పాల్గొనాలని, ఈ పోటీల ద్వారా స్నేహభావం పెంపొందుతుందని, శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని, జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర స్థాయిలో జిల్లా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ

**-జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)డి.మధుసూదన్ నాయక్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



దళితుల అభ్యున్నతి వారికి విద్య అవకాశం కల్పించడం కోసం అహర్నిశలు శ్రమించిన మహానీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పులమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా దళితుల శ్రేయస్సు, అభివృద్ధి, సమానత్వం కోసం భాగ్యరెడ్డి వర్మ చేసినా పోరాటం, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, హైదరాబాద్ సంస్థానంలో దళిత బాలికలు విద్యనభ్యసించాలనే ఉద్దేశ్యంతో అనేక పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. స్వాతంత్య్రం రాకమేందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షతలు అసమానతలు, మూఢనమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని, జోగిని దేవదాసి, వ్యవస్థల నిర్మూలనపై అనేక కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పి.రవీంద్రరెడ్డి, దళిత సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్ కలిసి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే చర్యలు

## సహాయ సంచాలకులు చంద్రకళ

జైనూర్, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని విత్తన, ఎరువుల షాపుల డీలర్లు అనుమతి లేని విత్తనాలు, ఎరువులు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం జిల్లా టాస్క్‌ఫోర్స్ సహాయ సంచాలకులు చంద్రకళ అన్నారు ఆమెతో పాటు వ్యవసాయ అధికారులు సోమవారం మండల కేంద్రంలో విత్తన ఎరువుల డీలర్ షాపులను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. షాపుల రికార్డులను పరిశీలించి, షాప్‌లలో అనుమానం వచ్చిన విత్తనాలను పరికరం ద్వారా పరిక్షించి అవి మంచి విత్తనాలు అని అన్నారు. డీలర్ నిర్వాహకులు రికార్డును సక్రమంగా నమోదు చేయాలని, స్టాక్ వివరాల రోజువారిగా నమోదు చేయాలని రైతులకు విక్రయిస్తున్న విత్తన, ఎరువుల ఒరిజినల్ బిల్లులను రైతులకు అందించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విత్తన పరిశీలన అధికారి దుర్గేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.



వెంకటేష్, వ్యవసాయ అధికారి జాదవ్ పవన్‌కుమార్, డీలర్లు పాల్గొన్నారు.

# షీటీం సేవలపై అవగాహన పెంచుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



షీటీం సేవలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని షీటీం ఇంచార్జి సునిత పేర్కొన్నారు. సోమవారం మండలం లోని రహపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన మహిళలు, యువతులు ఎవరైనా హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైతే షీటీమ్‌ను సంప్రదించాలని సూచించారు. సైబ్ క్రైమ్‌కు గురి అయితే 1930 కాల్ చేయాలని, అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు నెంబర్లు ఇవ్వకూడదని సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని లేదా సీటీం ఆసిఫాబాద్ 8712670564కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీటీం సభ్యులు స్వప్న, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నిర్మాలన

జైనూర్, ప్రభాతవార్త :



పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులను అరికట్టవచ్చుని ఊషగం ఆసుపత్రి హెచ్ఈఓ జాదవ్ అన్నారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు సోమవారం ఆయనతో పాటు వైద్య ఉద్యోగులు జైనూర్ మండలంలోని గూడమామడ సబ్‌సెంటర్ పరిధిలోని అడ్డెసారా వడ్డెర గూడ గ్రామాల్లో సందర్శించారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచ ఏసి ఆ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు వాడుకునే నీటి పాత్రలలో మినీ ట్యాంకులలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంటే లార్వా దోమలు వృద్ధి చెందుతాయని దాని ద్వారా మలేరియా జ్వరాలు ప్రబలుతాయని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆ గ్రామంలో గర్భిణి మహిళా అరుణకు రిస్క్‌గా ఉండడంతో ఆమెతో మాట్లాడుతూ రక్తహీనత ఆరోగ్యం విషయం గురించి పలు సూచనలు ఇచ్చారు. ఆ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి కుమారి, హెల్త్ అసిస్టెంట్ భరత్, ఏఎన్ఎంలు సేవంత, ఆశా వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి ద్వారా ప్రత్యేక చర్యలు

## -జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టరేట్ చాంబర్‌లో ఆర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ హనసుద్దీన్ తాను ప్రభుత్వం ఉత్తర్వులు 59 ప్రకారం భూమి క్రమబద్దీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, 50 శాతం రాయితీతో రుసుము చెల్లించేందుకు అవకాశం కల్పిం చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహెగాం మండల కేంద్రానికి చెందిన ఆలం హనుమంతు తనకు దహెగాం శివారులో భూమి ఉందని, ఇటు భూమి ప్రభుత్వం అందిం చిన నూతన పట్టా పాసు పుస్తకం నందు శివారులో భూమి ఉందని, ఇటు భూమి ప్రభుత్వం అందించిన నూతన పట్టా పాస్ పుస్తకం నందు నమోద కాలేదని, ధరణి పోర్టల్ నందు సరదు భూమి నిషేధిత జాబితాలో ఉందని, ఈ విషయమై విచారించి న్యాం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం అడ గ్రామానికి చెందిన మోర్లే నిర్మల, కాగజ్‌నగర్ మండలం రాజీవ్‌నగర్ గ్రామానికి చెందిన దుర్గం వెంకటలక్ష్మి తాము కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, సొంత ఇంటి స్థలం ఉన్నందున గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వేరు వేరుగా దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని బజారు వాడి ప్రాంతానికి చెందిన సహేరా బేగం తన భర్త నుండి విడాకులు అయ్యాయని, నిరుపేద అయిన తనకు నివసించేందుకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు/ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల భీమేష్ తన తాతకు ప్రభుత్వం ద్వారా మర్తిడి గ్రామ శివారులో భూమిని ఇనాం క్రింద మంజూరు చేసి ఓఆర్‌సి ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం ఇట్టి భూమి మరొకరి పేరు మీద పట్టా చేయడం జరిగిందని ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ ఆర్టీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏఈఓలు

దహెగాం, ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని గెర్రె, గిరవెల్లి, ఖర్జీ,కల్వడ గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను సోమవారం ఏఈఓలు సుస్మిత, లక్ష్మిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో 17శాతం తేమ ఉండే విధంగా వరిధాన్యంను ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. కేంద్రాలలో రైతులు ఆరబోసిన వరిధాన్యంను పరిశీలించారు. ధాన్యంలో తాలు, రాళ్లు, రంగుమారిన ధాన్యం, ఎంతశాతం ఉందో పరిశీలించారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

జైనూర్, ప్రభాతవార్త :



ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలు ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్ అన్నారు. సోమవారం పంచాయతీలోని సోమవారం పంచాయతీలోని సోను పటేల్ గూడలో ఉపాధిహామీ పథకం నిర్మించే ఇంకుడు గుంత పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఇంకుడు గుంతల నిర్మాణ నిర్మాణానికి టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్ మార్కౌట్ ఇచ్చి ముగ్గు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతీ ఇంటింటికి ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఇంకుడు గుంతల నిర్మాణ ంవల్ల పరిసరాల పరిశుభ్రతతో పాటు భూమిలో నీటి శాతం పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ శ్రీనివాసరెడ్డి, టెక్నికల్ అసిసెనంట్ గులాబ్ సింగ్ , ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్రం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ బంద్‌తో ప్రజల అవస్థలు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



జూబ్లీ మార్కెట్ బంద్‌తో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం నుండి రెండు రోజుల పాటు కూరగాయల మార్కెట్‌ను బంద్ చేస్తున్నట్లు వ్యాపారులు పిలుపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో కూరగాయలతో పాటు ఇతర సామాన్లకు కొనుగోలు చేయడానికి మార్కెట్‌కు వచ్చిన ప్రజలు ఏమీ కొనుగోలు చేయకుండానే తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు. బయట మార్కెట్లో కూరగాయలు వీధుల్లో తిరుగుతూ అమ్ముతున్నారని దీంతో మార్కెట్‌లో ప్రజలు రావడం లేదని దీంతో తమ వ్యాపారాలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని వివేకానంద చౌక్‌లోని పాత స్థలంలో తమకు కూరగాయలు అమ్ముకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరూతు రెండు రోజుల పాటు బంద్‌ను ప్రకటిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:




గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని డీడీ డాక్టర్ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం మలన్ గోండి గ్రామానికి చెందిన కె. సోమ స్వయం ఉపాధికి ఆర్థిక సాయం మంజూరు చేయాలని, ఝరి గ్రామానికి చెందిన చంద్రకళ తన కుమార్తెకు గురుకులంలో సీటు ఇప్పించాలని, ఇంద్రవెల్లి మండలం మామిడిగూడ గ్రామానికి చెందిన మంజూలత ఆశ్రమ పాఠశాలలో సీటు ఇప్పించాలని దరఖాస్తులు సమర్పించారు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, జేడీఎం నాగభూషన్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో పలువురు చేరిక

జైనథ్, ప్రభాతవార్త:





కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవ భవన్‌లో జైనథ్ గ్రామానికి చెందిన పుంద్ర రవి కిరణ్‌రెడ్డి, కుంట కిష్టారెడ్డి, తిప్పిరెడ్డి, సంతోష్‌రెడ్డి, బండి కిష్టాన్న, ఎల్మా గంగారెడ్డి బీజేపీపార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్, జిఆల్ల ఎస్టీ సెల్ చైర్మన్ సాడ్మాకె ఆనంద్‌రావు, పిడుగు స్వామియాదవ్, అల్లూరి అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సర్పంచ్ రాజన్న, పోతారాజు సంతోష్, బేల మండల ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ మడావి చంద్రకాంత్, రామ్‌రెడ్డి, ఫైక్ షహీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాదావత్ పూర్ణచందర్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని హస్నాపూర్ గ్రామంలోని ఒకటైన జం సునీల్-పల్లవి వివాహానికి ఖానాపూర్ నియోజక వర్గ ఆశాజ్యోతి గిరిజన ముద్దుబిడ్డ లోకల్ బాదావత్ పూర్ణచందర్ నాయక్ యువసేన సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశ్వీరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ మండల పూర్ణ యువసేస సభ్యులు శివ ప్రసాద్, సచిన్‌నాయక్, యువరాజ్, అర్జున్‌నాయక్, గోపాల్, విశ్వనాథ్ నాయక్, పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలుఅమ్మితే కఠిన చర్యలు

ఖానాపూర్, ప్రభాతవార్త :




ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామంలో ఉన్న రైతు వేదికలో ఖానాపూర్ మండలానికి చెందిన ఫర్టిలైజర్ దుకాణాల యజమానులతో ఖానాపూర్ సీఐ నారాయణ వ్యవసాయ అధికారు లతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలను , ఎరువులను, క్రిమిసంహారక మందులను రైతులకు అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమలో జిల్లా , మండల వ్యవసాయ అధికారులు, ఎస్సై శంకర్, ఫర్టిలైజర్ దుఖానాల యజమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### - ఎంపీడీఓ గజానంద్‌రావు

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రైతు వేదికలో మంగళవారం ఎంపీపీ ఎం. గోవర్ధన్ అధ్యక్షతన జరిగే జైనథ్ మండల సర్వసభ్య సమావేశానికి జైనథ్ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని జైనథ్ మండల ఎంపీడీఓ గజానంద్‌రావు, ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలలకు జరిగే సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖల అధికారులు తమ సంపూర్ణ సమాచారంతో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల పీఏసీఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు డైరెక్టర్‌లు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

జైనథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించడం పట్ల సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంలో సోమవారం మండల కేంద్రమైన జైనథ్‌లో రెవెన్యూ కార్యాలయం ముందు సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల వీఆర్‌ఏలు క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో వీఆర్‌ఏల సంగం మండల అధ్యక్షులు మడావి సంతోష్ మాట్లాడారు. గ్రామ స్థాయిలో వీఆర్‌ఓల రద్దు అయిన తర్వాత గ్రామ ప్రజలకు రైతులకు, మహిళలకు తమ ద్వారా ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు మడావి సంతోష్, ఉపాధ్యక్షుడు కోవనందు, కో కన్వీనర్లు వై. సువర్ణ, ఎండి సలీం, సలహాదారులు ఎస్‌కె హుస్సేన్, డి. వెంకటరమణ, కోశాధికారిపి. గంగా ప్రసాద్, ఎం. వెంకన్న, జి.కమలతో పాటు మండల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## సామాజిక సేవాకారుడు భాగ్యరెడ్డి వర్మ

### - మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



చదువుతోనే అన్ని సాధించవచ్చు అని చాటిచెప్పిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంతో ముఖ్యమని, ఎలుగెత్తి చాటిచెప్పిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని, ఆయన జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, ఆర్డీవో స్రవంతి, డిఎస్పీ జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఘనంగా మహారాణా ప్రతాప్ జయంతి వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మహారాణా ప్రతాప్ జయంతి వేడుకలను సోమవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మహారాణా ప్రతాప్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ భారత దేశం చరిత్రలో గొప్ప పోరాట యోధుడు మహారాణ ప్రతాప్ అన్నారు. మహారాణా ప్రతాప్ పోరాటాలు దేశ చరిత్రలో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి పోరాటయోధుడు మన దేశంలో జన్మించడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, సంతోష్, వెంకట్‌రెడ్డి, సబ్దార్, కాంత, శివకిరణ్‌రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

## వివాహ నిశ్చితార్థానికి హాజరై జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలానికి చెందిన మారుమూల వంక తుమ్మ గ్రామానికి చెందిన ఆదివాసీలు ఒక వివాహ నిశ్చితార్థానికి వెళ్లి వస్తున్న సందర్భంగా మార్గమధ్యలో ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ కనిపించగానే ఆత్మీయంగా పలకరించారు. ఒకేసారి అందరూ ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ముక్తకంఠంతో మా గ్రామానికి బోరు వేసి తాగునీటి సమస్యను తీర్చారని మీ మేలు మేము మర్చిపోమని జడ్పీ చైర్మన్‌తో అనడం అందరి ముఖాల్లో నవ్వులు కనిపించాయి. సాధారణ వ్యక్తిగా రోడ్డు మీద అందరితో కలివిడిగా కలిసిపోయే జనార్ధన్ రాథోడ్ మనస్తత్వాన్ని దారినపోయే వారంతా చర్చించుకున్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని దొడంద గ్రామంలో బంజారా ఆరాధ్య ధైవమైన జగదంబదేవి, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో సోమవారం ప్రతిష్టాపించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాఉల కుమ్ర ఈశ్వరిబాయి, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, బంజార యువసేన సేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సంజీవ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బంజారా మహారాజులు దేవిభక్తి సింగ్ మహారాజ్, రాంసింగ్ మహారాజ్‌లతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంల ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# వెదురు డిపో ఏర్పాటు చేయాలని వినతి పత్రం

జన్నారం, ప్రభాతవార్త



వెదురు డిపో ఏర్పాటు చేయాలని మండలంలోని మహేంద్ర కుల పెద్దలు సోమవారం కడెం గ్రామానికి విచ్చేసిన అటవీ, దేవాదాయ, న్యాయశాఖ మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి ఖానాపూర్ శాసనసభ్యురాలు అజ్మీరా రేఖశ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో జన్నారం మండలంవలో వెదురు డిపో ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేంద్ర పెద్దలు వారితో మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1500 కుటుంబాలు అటవీపై అడవిలో దొరికే వెదురును తీసుకొచ్చి కులవృత్తిగా అల్లుకునే తడకలు, గుల్లలు, చాటలు, మొదలగు గృహప్రయోగ వస్తువులు ఊరూరా తిరిగి అమ్ముకొని జీవనం సాగిస్తారు. కానీ ఇప్పుడు టైగర్ జోన్ ఏర్పాటు మూలంగా అడవిలోకి ప్రవేశం లేకుండా పూర్తిగా జీవనాధారం కోల్పోయాము. ఇట్టి జీవనాధారం కోల్పోయిన మాపై ఫారెస్ట అధికారులు దాడులు ఆపాలని, వెదురు ద్వారా తయారు అయిన వస్తువులు అమ్ముకునేటప్పుటు అటవీ అధికారుల ఆంక్షలు ఎత్తివేయాలని, మేదరి వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి తయారైన వస్తువులను మార్కెట్ అమ్ముకునే సౌకర్యం కల్పించాలని, అలాగే అర్హులైన మేదరులకు దళిత బంధు రైతుబంధు, మాదిరిగా మేదరి బంధు ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ పథకం యందు మేదరులకు ప్రాధాన్యం కల్పించాలని వినతి పత్రం ద్వారా వారు కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఇబ్బంది కలగకుండా చూస్తామని, అధికారుల సమీక్ష నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర పెద్దలు నరసింగరావు, నర్సయ్య, రాజన్న, మల్లయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరిజిన్ డైరీ సంస్థ డైరెక్టర్ ఆదినారాయణ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త




బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై కుట్రపూరితంగా ఫ్లెక్సిలు పెడుతున్న ఆరిజిన్ డైరీ సంస్థ డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసీటి కేసు నమోదు చేయాలని తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం ప్రశాంత్ ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య వచ్చినా వెను వెంటనే స్పందించి వారి కష్టసుఖాల్లో ఎప్పుడు అండగా ఉంటూ బెల్లంపల్లి అభివృద్ధియే తన శ్వాసగా జీవిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను రాజకీయ వేధింపులకు తురిచేస్తు తన వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా నిరాధరమైనటువంటి ఆధారాలతో ఆరిజిన్ డైరీ సంస్థ డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి. రెడ్డి అనే అగ్రవర్ణకుల అహంకారంతో దళిత ఎమ్మెల్యే పైన హైదరాబాద్ నందు ఫ్లెక్సీలు పెడుతూ తీవ్ర మనోవేదన గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఖబర్దార్ ఆదినారాయణ రెడ్డి అంటూ హెచ్చరించారు. ఇలాంటి చర్యలు మరల పునరావృతం కాకుండా వారిపైన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసీటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలుగా విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఒక ఎమ్మెల్యేకు కనీస మర్యాద లేకుండా వారి వ్యక్తిత్వాన్ని కించపరచడం అనేది యావత్ బెల్లంపల్లి ప్రజానీకాన్ని అగౌరవపర్చినట్టుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దుర్గం భానుప్రసాద్, నాయకులు గోమాస క్రాంతి, దుర్గం శ్రీనివాస్, మనీదిప్, కామెర ఉదయ్, హర్ష, ఉదయ్‌లు పాల్గొన్నారు.

## తోట రవి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### -తెలంగాణ మాల మహానాడు నాయకులు డిమాండ్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



హాజీపూర్ మండల కేంద్రంలో వాట్సప్ గ్రైప్ వేదికగా ఆసాది ప్రవీణ్ అనే దళిత యువకుడు మండల అధ్యక్షుడు మాల మహానాడు హాజీపూర్‌పై ఇష్టం వచ్చినట్టు బూతులతో అనుచిత వ్యాఖ్యలు చేసిన అగ్రవర్ణ తోట రవి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు వెంటనే నమోదు చేసి రిమండ్ చేయాలని తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం రోజున హాజీపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తోట రవి అనే వ్యక్తి నోటి దురుసుగా వాట్సాప్‌లో దళితులను బూతులు తిట్టడాన్ని తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వ్యాఖ్యలు పునరావృతం కాకుండా తోట రవి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దమ్మ రాజశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధుకర్, రాష్ట్ర కార్యదర్శి సోగాల కిష్టయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూపెల్లి మల్లన్న, తోకల రమేష్, బడికెల సమ్మన్న, ఎరుకల నర్సింగ్, ఆసాది ప్రవీణ్, దొండ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు

మందమర్రి, ప్రభాతవార్త

సోమవారం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు జి. యశోద మోహన్ రెడ్డి సేవా



సభ్యులు ఫ్యాకల్టీతో సోమవారం స్థానిక ఎల్లందు క్లబ్‌లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ రెండవ తేదీన సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా తేదీ 27.05.2023 శనివారం రోజు ఉదయం 9గం॥లకు మహిళలకు ఆటల పోటీలు, గ్రూప్ డాన్స్‌లు, ఎల్లందు క్లబ్ మందమర్రిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జూన్ రెండవ తేదీన సింగరేణి పాఠశాల మూదానంలో ఏర్పాటు చేయబోయే సేవా స్టాల్స్, తినుబండారాల స్టాల్స్ పై చర్చించారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటల నుండి 6గంటల వరకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవ సమితి, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ కె.మైత్రేయ బంధు, లేడిస్ క్లబ్ సభ్యులు కవిత, శంకరయ్య, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ, యోగా మాస్టర్స్, సింగరేణి సేవా సమితి కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అట్టపల్లి రమ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు సంపత్, సాయి, ప్రభాకర్ తదితరులు కంటి వెలుగు కార్యక్రమంలో సేవలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.

## చిరుధాన్యాలపై వంటల పోటీలు, అవగాహన

లోకేశ్వరం, ప్రభాతవార్త :





లోకేశ్వరం సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలో చిరుధాన్యాలపై వంటల పోటీలు నిర్వహించారు. వాటి ఆవశ్యకతపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని ర్విహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సజ్జలు, రాగులు, మొక్కజొన్న, సాములు, అండ్ కొర్రలు, తదితర చిరుధాన్యాలు ఎంతో మేలైన ఔషద గుణాలు మాంసకృత్తులు,పీచు పదార్థాం, ఐరన్ క్యాల్షియం ఎక్కువగా ఉంటాయి. చిరుధాన్యాలు తీసుకోవడం వలన పోషకపదార్థాలు లభిస్తాయన్నారు. మనియి అవయవాల్లోని కొవ్వును తగ్గించి రక్తపోటు, క్యాన్సర్‌ను నివారించవచ్చు అని, ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయని అన్నారు. మూత్రపిండాలు, కాలేయం సమస్యలు రాకుండా రోగనిరోధక శక్తిని పెంపొదిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో సరిత, ఎంపిడివో సల్మాన్ రాజ్, అంగన్‌వాడీ టీచర్లు, విజయ, సురేఖ, ముత్తన్న, లత, చందు తాయి, కల్పన, పద్మ, ఫరానా, గంగామణి, సునీత, కాంతమ్మ,పద్మజావాణి, లలిత, శిరీష, శోభ, రాజమణి, విజయలక్ష్మి, సుజాత, సువర్ణ, విమల, సురేఖ, శ్రీలత, అంగన్‌వాడీలు, ఆయాలు, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూంల చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త :

గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో డబుల్ బెడ్‌రూం లబ్దిదారులకు మంజూరీ అయిన మొదటి విడత చెక్కులను సోమవారం జడ్పీటిసి కొమిరిశెట్టి విజయ అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వంత స్థలం ఉండి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్‌రూం పథకంలో భాగంగా మొదటి విడత కింద గ్రామంలోని 30మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఒక్కొక్క లబ్దిదారునికి పూర్తి అయిన బెస్‌మిట్ కింద రూ85వే5వందల చెక్కులను అందజేశారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### - ముత్తారం ఎస్ఐ బేతి రాములు

ముత్తారం, ప్రభాతవార్త.



కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ బేతి రాములు హెచ్చరించారు. ముత్తారం మండలంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో, గోదాముల్లో, అనుమానం ఉన్న ప్రదేశాలను మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్‌తో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బేతి రాములు మాట్లాడుతూ ముత్తారం మండలంలో నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎవరైనా ఫర్టిలైజర్స్ దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేగాకుండా నకిలీ విత్తనాలను రవాణా చేసినా చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణా విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించి, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నకిలీ విత్తనాలు విక్రయించి, రవాణా చేసి అవసరమైతే పిడి యాక్ట్‌లు సైతం పెడుతామని హెచ్చరించారు.

# అనుమతి లేని విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

## సహాయ సంచాలకులు చంద్రకళ

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



విత్తన, ఎరువుల షాపుల డీలర్లు అనుమతి లేని విత్తనాలు, ఎరువులు నకిలీ విత్తనాలు విక్రయించి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ కమీషనరేట్ హైదరాబాద్ చంద్రకళ అన్నారు. సోమవారం మండలంలోని విత్తన దుకాణాలను, ట్రాన్స్‌ఫోర్ట్ ఆఫీస్‌లను టాస్క్ ఫోర్స్, వ్యవసాయశాఖ అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతి లేని విత్తనాలు డీలర్లు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేయడం జరుగు తుందని రైతులకు విత్తనాలు విక్రయించే టప్పుడు రసీదుపై విత్తనాలకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని అన్నారు. విక్రయం నిల్వ వివరాలు సైతం పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఎవరైనా గ్లైసిల్ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయశాఖ, పోలీసుశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీలర్లు తప్ప కుండా స్టాక్ బోర్డు రాయాలని నాసిరకం విత్తనాలు విక్రయించి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. ఈ తనిఖీల్లో డీఏఓ శ్రీనివాస్‌రావు, టాస్క్‌ఫోర్స్ బృందం ఎస్ఐ సందీప్, కానిస్టేబుల్ మధు, సంజీవ్, కాగజ్‌నగర్ ఏడీఏ మనోహర్, కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ, విత్తన పరిశీలన అధికారి దుర్గేష్, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రేషన్ డీలర్ల పరిష్కరించాలి

కెరమెరి, ప్రభాతవార్త :



కెరమెరి మండలంలో తెలంగాణ రాష్ట్ర చౌక ధరల దుకాణాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించని కారణంగా జూన్ 5వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తామని వారు తెలిపారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మా న్యాయమైన సమస్యలని రాష్ట్ర వ్యాప్త డీలర్లకు వేతనం ఇవ్వాలని, 2021లో స్ట్రైక్ నోటీసు ఇచ్చిన సమయంలో ప్రభుత్వం మంత్రులతో మా సమస్యల పరిష్కారానికి సబ్ కమిటి వేయడం జరిగిందని ఇంత వరకు ఏ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని, దిగుమతి హమాలీ ప్రభుత్వమే భరించాలని , ప్రతీ ఎంఎల్ఎస్ పాయింట్‌లో వెయిబ్రిడ్జ్‌లు ఏర్పాటు చేయాలి, శాశ్వత ఆథరైజేషన్ ఇవ్వాలని తదితర డిమాండ్‌లను జూన్ 4వ తేదీలోపు పరిష్కరించకుంటే మా జేఏసి పిలుపు మేరకు దుకాణాలు బంధ్ చేసి వివిధ రూపాలలో మా ఆందోళనలు ఉద్యమాలు ఉధృతంగా చేసడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు రాజు, బత్తుల రమేష్, మల్లికార్జున్‌గౌడ్, రవీందర్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### -డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బాలాజీ ఫర్టి లైజర్స్ షాపును డిసిపి సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి, గోదాంలో నిల్వ ఉన్న విత్తనా లను పరిశీలించారు.య షాప్‌లో స్టాక్, సేల్ వివరాలు, రిజిస్టర్, బిల్స్ వివరాలు పరిశీలించారు. రైతులకు నకిలీ విత్తనాలు నాసిరకం ఎరువులు ఎవరు అమ్మరాదని ఎవరైనా అమ్మితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు. రైతులను ఎవరు మోసం చేయరాదని, నకిలీ విత్తనాలను నాసిరకం ఎరువులను ఎవరు అమ్మరాదని అలా ఎవరైనా అమ్మితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అమ్మే ప్రతి విత్తనాలు ఎరువులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాలు నాసిరకం ఎరువులు ఎవరైనా అమ్మిన, సరఫరా చేసిన, కొనుగోలు చేసిన ఎటువంటి సమాచారం తెలిసిన స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీల్లో తాండూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జగదీష్, బెల్లంపల్లి రూరల్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందర్ రెడ్డి, మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అర్జీదారులు ఒకే సమస్యపై పలు మార్లు ప్రజావాణికి రా కుండా సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలు సమ్యలపై వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఒకే సమస్యపై పలుమార్లు అర్జీదారుల ప్రజావాణికి రాకుండా సరైన వివరణ ఇవ్వాలన్నారు. ఈప్రజావాణిలో ఆర్డీఓ రమేశ్ రాథోడ్, డీఆర్‌డీఓ కిషన్ పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజలతో స్నేహభావంగా మెసులుకోవాలి

### - జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నాణ్యమైన పోలీసు వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి, వారితో స్నేహభావంగా మెసులుకోవాలని, పోలీసు గౌరవం మరింత పెంచేవిధంగా కృషిచేయాలని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులు తమ ఫిర్యాదులను జిల్లా ఎస్పీకి సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ వారిని ఆప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండఆలని, వారితో స్నేహభావంగా మెసులుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని సూచించారు. పోలీసుల సహాయం కావాలనుకునేవారు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని, లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599 కు సమాచారం అందించాలని అన్నారు.

## మహిళా ఎమ్మెల్యేగా ఉన్న కూడా మహిళలకు ఇన్ని కష్టాలా..!

### -ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వడ్గం గ్రామ పంచాయతీ జైత్రంతండాలో ప్రజలు నీళ్ల కోసం పడుతున్న ఇబ్బందులను స్థానికుల ద్వారా తెలుసుకొని గ్రామాన్ని ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళలు తాగు నీటి కోసం నిత్యం 2కిలో మీటర్లు ప్రయాణం చేసి నరకం చూస్తున్నారని, ఇంటింటికీ నల్లా నీళ్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎక్కడ దాక్కున్నాడో అని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఒక మహిళా అయినా కూడా నియోజక వర్గంలో మహిళలకి ఇన్ని కష్టాలు రావడం ఖానాపూర్ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. వెంటనే గ్రామానికి తాగునీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమరే నాగోరావ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఉత్తమ్ ముఖడే, గ్రామస్తులు నారాయణ సబ్లే, దికు పద్వాల్, నానాక్‌రామ్, మహిపాల్,మమత, కవిత, కళ్యాణ్ రాథోడ్, భావరాజ్ సోన్ కాంబ్లే పాల్గొన్నారు.

## అందవెల్లి వంతెన మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి పెద్దవాగు వంతెన నిర్మాణ పనులను సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిశీలించారు. ఇరు మండలాల ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందుల దృష్ట్యా వంతెన మరమ్మతులు పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను, గుత్తేదారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున త్వరితగతిన పనులను పూరి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## దళిత చైతన్యానికి ప్రతిభ భాగ్యరెడ్డి వర్మ

హాజీపూర్, ప్రభాతవార్త



ప్రముఖ సంఘ సంస్కర్త దళితజాతి విద్యావికాసానికి మాదరి భాగ్యరెడ్డి వర్మ కృషి చేశారని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. హాజీపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత ఉద్యమ ధ్రువతార మాదరి భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ మహానీయుడు దళిత బాలల కోసం 1930 సంవత్సరంలోనే 26 పాఠశాలలు ప్రారంభించారని, బాల్య వివాహాలను నిరోధించాలని మద్యపాన వ్యతిరేక ఉద్యమం చేశారని హేతవాద శాస్త్రీయ భావజాల వ్యాప్తికై వెనుకబడిన కులాల అఖిల భారత మహాసభకు అధ్యక్షత వహించారని, అతడు వేసిన ప్రతి అడుగు అఖిల భారత స్థాయిలో చేశారని, ఆ మహానీయుడు చేసిన సంస్థలను త్యాగాలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధుకర్ జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూపెల్లి మల్లేష్, మండల రవికుమార్, సుద్దాల సమ్మయ్య, తోకల రమేష్, బడికెల సమ్మయ్య, ఈద తిరుపతి, బడుగు తిరుపతి, చంటి ప్రశాంత్, భోగ సురేందర్, బైన మోహన్, బడికెల మధు, మాల మహానాడు ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు.